**సర్వత్రా విమర్శలు**

తాగి ఊగుతున్న పబ్బులపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. రాత్రి 8 గంటలు మొదలు కొని అర్ధరాత్రి 12 అయినా అవే సౌండ్లు.. ఇరుగు పొరుగు వారికి నిద్రా భంగం కల్పిస్తున్నామన్న ధ్యాస కూడా వారికి ఉండడం లేదు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని పబ్బులపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టే ఏకంగా కల్పించుకుంటోంది. పబ్బులలో రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి మ్యూజిక్ సౌండ్లు పెట్టకూడదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధన కూడా రాత్రి పది గంటలు మొదలు కొని ఉదయం ఆరు గంటలకు వర్తించేలా జారీ చేసింది. ఈ ఉత్తర్వులు మంగళవారం నుండి అమలులోకి రావడం గమనార్హం. కాగా గణేశ్ ఉత్సవ సమయాలు కూడ ఎక్కడా ఎలాంటి అభ్యంతరకర సౌండ్లు రాలేదు.

# పెరుగుతున్న ధ్వని కాలుష్యం

**పబ్బులపైనా విమర్శలు ఎక్కువే..**

**నిర్మాణ పనులు, వాహన హారన్లు ఈవెంట్ల మ్యూజిక్కే కారణం**



హైదరాబాద్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : కాలం మారుతున్న కొద్దీ నగరాల్లో ధ్వని కాలుష్యం సమస్య అంతకంతకూ పెరుగుతోంది. కాలం మారినట్లుగానే ఇప్పుడు అన్నింటికీ వాహనాల మీద ఆధారపడుతుండడం తెలిసిందే. అభివృద్ధి కార్యకలాపాల పేరిట రోడ్లు తవ్వడం, మురుగు కాలువల పైప్ లైన్ తదితర ప్రాజెక్టుల పనులు వివిధ శాఖలు చేపడుతున్నాయి. ఇవే కాదు..రాత్రిళ్లు క్లబ్‌లు, పబ్‌లు కూడా ఆట పాటలు, సంగీత వాయిద్యాల హోరు వెరసి ఇవన్నీ శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్నాయని పలువురు గుర్తు చేస్తున్నారు. పిల్లా పాపలతో ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు రాత్రి మంచం మీద నడుం వాల్చే వరకు కూడా ఈ శబ్దాలు రాజధానిలో రణగొణ ధ్వనులు షరా మామూలు అయ్యాయి. ఫలితంగా వెలువడే శబ్దకాలుష్యం నగర వాసులను తీవ్రంగా వేధిస్తోంది. వాహనాల రణగొణ ధ్వనులు ఒకటైతే వాటి హారన్లు మరో వైపు ఇబ్బంది పెడుతున్నాయి. అది కూడా చెవులు చిల్లులు పడే స్థాయిలో ఉండడం గమనార్హం. బంజారాహిల్స్ పంజాగుట్ట లాంటి ప్రాంతాలలో వాహనాల రణగొణ ధ్వనులకు రాత్రి పూట ఆయా ప్రాంత వాసులకు సరిగా నిద్ర కూడా పట్టడం లేదు.ఇది మహా నగరంలో శబ్దకాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరిగి పోతోందని చెప్పడానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రతి ఐదుగురిలో ఒకరిలో శబ్దకాలుష్యం గణనీయ ప్రభావం చూపిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. పర్యావరణ పరంగా ఆరోగ్యంపై దీని ప్రభావం ఎంతగానో ఉంటోందట !! రణగొణ ధ్వనుల కారణంగా రక్తపోటు పెరుగుతోందని, ఇది హైపర్ టెన్షన్‌కు ఆపై హార్ట్ ఎటాక్ లాంటి వాటికి దారి తీస్తుందని స్పష్టం చేసింది. పిల్లల ఆరోగ్యంపై కూడా శబ్దకాలుష్యం ప్రభావం చూపిస్తోందంట. నైట్ క్లబ్‌లు, పబ్‌లు, ఫిట్‌నెస్ జిమ్‌లు, లైవ్ స్పోర్టింగ్ ఈవెంట్లలో ప్లే చేసే మ్యూజిక్‌తో పరిమితులు దాటుతుండడం ఇబ్బందులకు గురి చేస్తుందట. పరిమితికి మించి సౌండ్‌తో పాటలు వినడం కూడా మంచిది కాదని పలువురు చెబుతున్నారు.

పబ్‌లు మాత్రం వేళా పాలా లేకుండా సౌండ్లు పాటలను వినిపిస్తూ పరిసర వాసులను ఇబ్బంది పెడుతున్నాయి. దీనిపై గతంలోనూ పలు ఫిర్యాదులు రాగా పోలీసులు పెద్దగా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి సౌండ్ పెట్టరాదని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అది కూడా నగర పోలీసు చట్టం సౌండ్ అండ్ పొల్యూషన్ రెగ్యులరేషన్ ప్రకారంగానే ఈ లౌడ్ స్పీకర్లకు కూడా ఒక నియమిత సమయం వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తేల్చి చెప్పింది.

## బిటెక్ విద్యార్థి ఆత్మహత్య



అల్వాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: బిటెక్ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు పట్టణానికి చెందిన చరణ్‌రెడ్డి(21) నగర శివారు సిఎంఆర్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. అల్వాల్ మంగాపురంలోని ఓ ప్రైవేట్ హాస్టల్ ఉండడం జరుగుతోంది. ఇటీవల కొంత కాలంగా బాధితుడు స్నేహితులుతో ముభావంగా ఉంటున్నట్లు తెలిసింది. మంగళవారం స్వగ్రామం నుంచి బంధువులు వచ్చిన నేపథ్యంలో వారితో కలిసి స్థానికంగా ఉన్న ఓదాబాలో భోజనం చేశాడు. హాస్టల్‌కు తిరి వచ్చి అర్ధ రాత్రి వరకు స్నేహితులుతో కలిసి చదువుకు న్నాడు. రాత్రి హాస్టల్ గదిలో ఒంటరిగా పడుకు న్నా డు. ఉదయం గది తలుపులు తెరవక పోవడంతో అనుమానం వచ్చిన స్నేహితులు కిటికి నుంచి లోపలికి చూడగా ఫ్యానుకు ఉరి వేసుకుని ఉన్నాడు. హాస్టర్ నిర్వాహకులు పోలీసులకు సమా చారం ఇవ్వగా తులుపులు పగులు కొట్టి లోపలికి వెళ్ళి చరణ్‌రెడ్డిని కిందకి దించారు. అప్పటికే అతను ప్రా ణాలు విడిచినట్లు పోలీసులు నిర్ధారించడం జరి గింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు ఆత్మ హత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

కంటోన్మెంట్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: న్యూఢిల్లీలో నిర్మించిన పార్లమెంట్ భవనానికి బాబాసాహెబ్ అంబేద్కర్ నామకరణ చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన దళిత నేత రావుల సతీష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో దళిత సంఘాల నాయకులు నాపూరి చంద్రశేఖర్, బొట్టు విష్ణు, గిరి, నరి సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

**అనుమతులు లేకుండానే వ్యాపారాలు**

**ఫైర్‌సేఫ్టీ లేకున్నా పట్టించుకోని యంత్రాంగం**

**ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేస్తున్న అధికారులు**



హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: ఇటీవల జరుగుతున్న వరుస అగ్ని ప్రమాదాలను చూస్తే వ్యాపార కేంద్రాల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తుంది. ప్రభుత్వం సూచించే రక్షణ చర్యలు పెడచెవిన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే అధికార యంత్రాంగం రెండు మూడు రోజుల కనిపించి మళ్లీ వదిలేయడం పరిపాటిగా మారింది. షార్ట్ సర్క్యూట్, ఇతర చిన్నపాటి అజాగ్రత్తలు కారణంగా భారీ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నరగంలో తరుచూ ఇలాంటి అగ్నిప్రమాదాలు జరుగుతున్నా చర్యల్లో మాత్రం సబంధిత యంత్రాంగం విఫలమౌవుతోంది. తాజాగా సికింద్రాబాద్‌లోని రూబీ లాడ్జ్ అగ్నిప్రమాదంలో 8మంది మరణించిన విషయం తెలిసిందే.. అలాగే కొద్ది రోజుల బోయిగూడలో అగ్ని ప్రమాదం ఈప్రమాదంలో 11 మంది అక్కడికక్కడే సజీవదహనం కాగా మరొకరు పాణాలతో బయటపడ్డారు. ఇలా ప్రమాదం జరిగినప్పుడు అధికారులు నానా హడివిడి చేసి ఆర్వాత మరిచిపోతున్నారు. గోడౌన్ల నుంచి హాస్పిటళ్లు, హోటళ్లు, మాల్స్, మల్టీప్లెక్స్ దాకా ఇదే పరిస్థితి. వివిధ విభాగాల అధికారులు సిబ్బందికి పొంచి ఉన్న ప్రమాదాల గురించి తెలిసినా చర్యలు తీసుకోలేకపోతు న్నారు. పురాతణ భవనాల నుంచి కొత్త బిల్డింగ్‌ల వరకు ఇదే పరిస్థితి నెల కొంది. ఇలాంటి భవనాలకు ఫైర్ సేఫ్టీ ఏర్పాటు లేకపోవడం ఉన్నా పనిచేయకపోవడం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వెలుగుచూస్తున్నాయి. ప్రమాదాలు జరిగితే ఫైరింజన్‌లు, అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని ఇరుకు గల్లీల్లో అనుమతుల్లేకుండానే గోడౌన్ల ఏర్పాటు చేసుకుంటున్నారు. మూడేళ్ల క్రితం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ అగ్నిప్రమాదం, నాంపల్లిలోని ఖాన్ లతీఫ్‌ఖాన్ బిల్డింగ్‌లో జరిగిన ప్రమాదాలు ఎన్నో పాఠాయి నేర్పాయి. ఫైరింజన్‌లో నీళ్లు లేకపోవడం, సమయానికి ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకోలేకపోవడం లాంటి విషయాలు స్పష్టంగా కనిపించాయి. ఆరెండు ప్రమాదాల్లోనూ ఒకే సారూప్యత వాటికి ఫైర్‌సేఫ్టీ లేకపోవడమే. ఇంతపెద్ద ప్రదర్శనలు జరిగి వేలమంది సందర్శకులు వచ్చే ప్రాంతంలో కనీస జాగ్రత్తలు పాటించకపోవడం అగ్నిమాపక శాఖతో పాటు ఇతర శాఖల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. గ్రేటర్‌లో అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 40వేల వాణిజ్య భనాలు ఉన్నాయి. ఇందులో ఫైర్‌సేఫ్టీ ఉన్నవి 3నుంచి 4వేలు మాత్రమే. ఈలెక్కను 35వేలకుపైగా భవనాల్లో అధికారికంగా అగ్నిమాపక ఏర్పాట్లు లేవు. అనధికారికంగా వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. వినియోగం, విస్తీర్ణాన్ని బట్టి 1000 చదరపు మీటర్లు, నిర్ణీత అంతస్తులు దాటిని భవనాల్లో ఫైర్‌సేఫ్టీ తప్పనిసరి. కానీ నగరంలో ఆపరిస్థితి లేదు. ఫైర్‌సేఫ్టీ ఉన్న భవనాల్లో నిర్వాహణ లోపంతో వినియోగించలేని పరిస్థితి. ప్లాన్ ప్రకారం భవనం నిర్మించారా.. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నాయా అనేది పరిశీలించాకే పట్టణ ప్రణాళికా విభాగం నివాసయేగ్య పత్రం (ఓసి) జారీ చేయాలి, కానీ దీనికి విరుద్ధంగా ఓసీలు ఇస్తున్నారు. దీంతో అగ్నిప్రమాదం జరిగితే క్షణాల్లోనే తీవ్రత పెరుగుతోంది. నిర్ణీత స్థాయి విస్తీర్ణం, ఎత్తు దాటిన భవనాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు నియంత్రించేలా ఫైర్ ఎగ్జిట్వింగషర్లు, ఫైర్ హైడ్రెంట్లు, స్ప్రింక్లింగ్ సిస్టమ్, హోస్ రీల్స్, ఫైర్ అలారం ఏర్పాటు చేయాలి. మెజార్టీ భవనాల్లో నివారణ చర్యలు కనిపించడం లేదు. అధికారులు స్పందించి ఇలాంటి వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలని ఎలాంటి ప్రాణనష్టాలు జరగముందే మెల్కోనాల్సిన అవసరముందని పలువురు తెలుపుతున్నారు.

## బిజెపి కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు



మన్సూరాబాద్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: సోషల్ మీడియాలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసాడన్న అభియోగంపై మన్సూరాబాద్ బిజెపి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిపై ఎల్‌బినగర్ పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజు కొప్పుల నర్సింహారెడ్డికి టిఆర్ఎస్ శ్రేణులమధ్య సోషల్ మీడియాలో వార్ జరిగింది. కాగా టిఆర్ఎస్ శ్రేణులు పెట్టిన పోస్టులకు బదులుగా గతంలో పశ్చిమ బెంగాల్‌లో తృణమాల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపి శ్రేణులు ఛలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టారు. అట్టి కార్య క్రమం తీవ్ర ఉద్రిక్తంగా మారి బిజెపి శ్రేణులు పోలీసులపై దాడులకు దిగారు. ఆ వీడియోను బుధవారం కొప్పుల నర్సింహ్మారెడ్డి పోస్టు చేసి ఇక్కడ సైతం దాడులు చేయాలనే విధంగా సోషల్ మీడియాలో పోస్టు చేసారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు తెలంగాణ పోలీసులపై దాడులు చేయాలంటూ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి ప్రేరేపిస్తున్నారనే అభియోగంపై 153ఎ, 505(2), 506, 189 ఐ.పి.సి. సెక్షన్ల కింద కేసుల పెట్టి నాన్ బెయిలబుల్ వారెంట్ నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## సిలిండర్ల రీఫిల్లింగ్ కేంద్రాలపై పోలీసుల కొరడా

### 210 సిలిండర్లు సీజ్, 20మంది రిమాండ్



అనుమతి లేకుండా జనావాసాల మధ్య రీఫిలింగ్ చేస్తున్న సెంటర్ల నుంచి నార్సింగి పోలీసులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లు ఇవే.

నార్సింగి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : అనుమతి లేకుండా జనావాసాల మధ్యనే సిలిండర్లను రీఫిలింగ్ చేస్తున్న సెంటర్లపై నార్సింగి పోలీసులు కొరడా ఝులిపించారు. ఒకే రోజు 20.సెంటర్లపై దాడి చేసి 210.సిలిండర్లను సీజ్ చేశారు. ఈ సెంటర్ల నిర్వాహకులు 20.మందిని రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట్, శంకర్‌పల్లి మండలాల పరిధుల్లో ఉన్న 20గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్లను గుర్తించి, మా ఎస్.ఐలు ఆకస్మికంగా దాడులు చేసి నిర్వాహకులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఇటీవలనే కోకాపేట్‌లో ఈ రీఫిల్లింగ్ సెంటర్ వద్ద పేలుడు జరిగి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని, ఇలాంటి ప్రమాదాలు మరో మారు జరుగకుండా ఉండేందుకు తాము ఈ దాడులు జరిపినట్లు వివరించారు. పౌరులంతా యూనిఫాంలేని పోలీసులేనని, మీ ప్రాంతాలలో సిలిండర్ రీఫిల్లింగ్ చేస్తుంటే మాకు సమాచారం ఇవ్వాలని, మాకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే శాంతి భద్రతల స్థాపన సులువు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ దాడిలో పాల్గొన్న ఎస్.ఐలు, సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## అక్రమ నిర్మాణాల నిలుపుదల..

# మాపని కాదు : కమిషనర్

**అబాసు పాలవుతున్న టిఎస్-బిపాస్..?**

**దుండిగల్ మున్సిపల్‌లో ఊపందుకున్న అక్రమ నిర్మాణాలు**

**నిర్మాణాలపై చర్యలు చేపట్టాల్సింది డిటిఎఫ్, ఎంటిఎఫ్ విభాగాలే..**

**మేము నోటీసులు జారీ చేస్తాం..**

**పూర్తి అయితే వందశాతం పన్నులు విధిస్తాం : కమిషనర్ భోగీశ్వర్లు**

**పంచాయతీ అనుమతులతో టిఎస్-బిపాస్ నిబంధనలు ఉల్లంఘిస్తూ..**

**పదుల సంఖ్యలో బహుళ అంతస్తులు, భారీషెడ్ల నిర్మాణాలు**

**పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఆదాయం**

**టాస్క్‌ఫోర్స్ విభాగాలు టైంపాస్‌కేనా..?**



టిఎస్-బిపాస్ నిబంధనలు ఉల్లంఘించి కొనసాగుతున్న నిర్మాణం

దుండిగల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మున్సిపల్ నిబంధనల ప్రకారం అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడం, వాటిపై చర్యలు తీసుకోవడం డిటిఎఫ్ (డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్), ఎంటిఎఫ్(మున్సిపల్ టాస్క్‌ఫోర్స్)విభాగాలకు సంబంధించినది.. మేము నోటీసులు జారీ చేస్తాం.. నిర్మాణం పూర్తి అయితే వందశాతం పన్నులు విధిస్తాం.. ఈమాటలు చెబుతున్నది మున్సిపాలిటీలోని అన్ని విభాగాలకు బాధ్యత వహించే కమీషనర్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలుప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. బహాదూర్‌పల్లి, గండిమైసమ్మ, డి.పోచంపల్లి, గాగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో కొద్దిరోజులుగా అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి.పంచాయతీ అనుమతులతో, టిఎస్-బిపాస్ నియమాలను ఉల్లంఘిస్తూ కొందరూ బహుళఅంతస్థులను, అసలు అనుమతులే లేకుండా మరి కొందరూ భారీషెడ్లను యథేచ్ఛగా నిర్మిస్తున్న అధికార యంత్రాంగం ఉలుకుపలుకు లేకుండా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధానంగా ఈప్రాంతాలలో భారీ షెడ్లు పదులసంఖ్యలో కొనసాగుతున్న నేపథ్యంలో ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అధికారులు ఒకరిపై ఒకరు చెబుతూ దాటివేస్తున్నారు. మున్సిపల్‌లోని అన్ని విభాగాలను సమన్వయ పరుస్తూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారే వింత సమాధానాలు చెప్పడం విడ్డూరంగా ఉంది. కాగా ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న చైన్‌మెన్‌లు తమ చాతుర్యాన్ని చాటుకుంటూ చేతివాటాన్ని ప్రదర్శించడంతో పాటు ఇటు నిర్మాణదారులకు అటు ఆయా ప్రాంతాల నాయకులకు లోపాయికారి ఒప్పందాలకు వారదుల్లా మారారు అనే విమర్శలు లేకపోలేదు.

**అబాసు పాలవుతున్న టిఎస్-బిపాస్..?..** నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు పడుతున్నట్లు అనేకమంది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు.. అధికారులను బతిమాలాల్సిన పని అంతకన్నా లేదు.. నిర్మాణదారులు ఇబ్బందులు పడొద్దు అని పేర్కొన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టిఎస్-బిపాస్‌ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటే చాలు ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా, త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తూ అన్ని చోట్ల విజయవంతంగా అమలవుతున్న టిఎస్-బిపాస్ దుండిగల్ మున్సిపల్ పరిధిలో అబాసుపాలవుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణ అనుమతుల కోసం ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తున్న పలువురు అధికారులు స్థానిక నేతలతో కుమ్మక్కై ప్రభుత్వ నిబంధనలను అటకెక్కించి వారి స్వలాభమే ధ్యేయంగా పనిచేస్తూ ముఖ్యంగా రియల్ వ్యాపారులకు ఎర్ర తివాచీ పరిచి మరి ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం. దీంతో అక్రమ నిర్మాణదారులు ఎలాంటి జంకు లేకుండా తమ నిర్మాణాలను వేగంగా కొనసాగిస్తూ తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ప్రభుత్వ ఖజానాకు వెళ్ళాల్సిన ఆదాయాన్ని పంచుకు తింటున్నారని పలువురు బాహాటంగానే పేర్కొంటున్నారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల అధికార పార్టీ కౌన్సిలర్ అక్రమాలపై చర్యలు తీసుకోండి అని అధికారులకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు బుట్టదాఖలు అవడాన్ని పేర్కొనవచ్చు.

**అక్రమాలపై డిటిఎఫ్, ఎంటిఎఫ్ విభాగాలకు సమాచారం అందించాం: కమిషనర్ భోగీశ్వర్లు**

అక్రమ నిర్మాణాలపై దుండిగల్ మున్సిపల్ కమీషనర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ఈవిధంగా స్పందించారు. ప్రభుత్వం విడుదల చేసిన మున్సిపల్ నిబంధనల ప్రకారం అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాల్సింది డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్, మున్సిపల్ టాస్క్‌ఫోర్స్ విభాగాలు. మా సిబ్బంది (చైన్‌మెన్‌లు) అందిస్తున్న ఆయా వార్డుల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల వివరాలను మేము ఎప్పటికప్పుడు డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్, మున్సిపల్ టాస్క్‌ఫోర్స్‌కు సమాచారం అందిస్తున్నాము. మా దృష్టికి వచ్చిన తరువాత నిర్మాణదారులకు నోటీసులు పంపించి నిలుపదల చేసిన వారు సెలవుదినాల్లో పూర్తి చేస్తున్నారు. దీంతో వందశాతం పన్నులు విధిస్తున్నాము. సదరు అక్రమ నిర్మాణాలపై చర్యల గురించి డిటిఎఫ్, ఎంటిఎఫ్ విభాగాలను అడిగి తెలుసుకోండి అని పేర్కొనడం గమనార్హం.



అనుమతులు లేని భారీషెడ్లు

**భారీ షెడ్లు అంతే భారీగా..?..** ఇక భారీ షెడ్ల విషయానికొస్తే అసలు మాకు సంబంధం లేదు అన్న విధంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం చూస్తే ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్నారా..? లేదా నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్నారా..? అని పలువురి అభిప్రాయపడుతున్నారు. హెచ్ఎండిఏ పరిధిలో భారీషెడ్లు నిర్మించాలంటే హెచ్ఎండిఏ నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి. అనుమతులు పొందిన తరువాత వారి నిబంధనలను అనుసరించి నిర్మాణాలు కొనసాగాలి. అయితే ఇవేమి లేని కొందరూ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా భారీషెడ్లు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎవరైనా మున్సిపల్‌లో ఫిర్యాదులు చేస్తే నోటీసులు జారీ చేస్తాం అనేది సమాధానం. ఎందుకంటే భారీ షెడ్ల అంటే అంతే భారీగా ఉంటుందట.

**డిటిఎఫ్‌కు 10, ఎంటిఎఫ్‌కు 7..** మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈలెక్క ప్రకారం గత ఏడాది కాలంగా ఎన్ని నిర్మాణాలను జరిగి ఉంటాయనేది అధికారుల విజ్ఞతకే వదిలేయాలి. అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్, మున్సిపల్ టాస్క్‌ఫోర్స్ సమాచారం అందిస్తున్నామని కమీషనర్ పేర్కొంటున్నారు. అయితే కమీషనర్ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ విభాగం సిబ్బంది రికార్డుల ప్రకారం తెలిపిన వివరాలు చూస్తే గత ఏడాది సెప్టెంబర్(01-09-2021) నుండి నేటి వరకు (13-09-2022) డిస్ట్రిక్‌టాస్క్‌ఫోర్స్‌కు 10 నిర్మాణాలు, మున్సిపల్ టాస్క్‌ఫోర్స్‌కు 7 నిర్మాణాల వివరాలు మాత్రమే పంపిచినట్లు ఉండడం విశేషం. డిటిఎఫ్‌కు సంబందించి గత ఏడాది డిసెంబర్ 13న అడిషినల్ కలెక్టర్ పేషిలో, ఎంటిఎఫ్‌కు సంబంధించి గత ఏడాది సెప్టెంబర్‌లో ఐదు, అక్టోబర్ ఒకటి, డిసెంబర్‌లో ఒకటి మొత్తంగా ఏడు గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్ ఇన్‌వార్డులో అందజేసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

## విమోచన దినాన్ని అన్ని పార్టీలు జరుపుకోవాలి

### హార్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ



బూర్గుల విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బండారు దత్తాత్రేయ. చిత్రంలో జయప్రకాశ్ నారాయణ్

సైఫాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడ పట్ల హార్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా జరుపుకోవాలని సూచించారు. గతంలో తాను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాలను పలు మార్లు కోరడం జరిగిందని గుర్తు చేశారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బూర్గుల రామకృష్ణారావు వర్థంతిని పురస్కరించుకుని బుధవారం లిబర్టీ వద్ద ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది మహానుబావులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించారని వారి సేవలను గుర్తుంచుకోవాన్నారు. నైజాం పాలన అంతమొందించాలని ప్రజాస్వామ్య పాలన కోసం బూర్గుల ఎంతో కృషి చేశారని, కౌలుదారి పెత్తదారితనం పోవాలని, భూస్వాముల చేతిలో నలిగిపోతున్న రైతులను కాపాడానికి సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన కొనియాడారు. హైదరాబాద్ స్టేట్ భారతదేశంలో విలీనం అయిన తరువాత ఆయన అశయాలు దేశం ప్రగతి సాధించాలని, పేదరిక నిర్మూలన జరగాలని, విద్యా, వైద్య రంగాలలో దేశం గనీయమైన ప్రగతిని సాధించాలని కోరుకున్నారని ఆయన వివరించారు. ఆయన అశయాలను నెరవేర్చడానికి మనమంతా కృషి చేయాలని సూచించారు. లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డా.జయప్రకాష్‌నారాయణ మాట్లాడుతూ బూర్గుల పదవులను అశించకుండా ప్రజల ప్రయోజనాల కోసం ఎంతో త్యాగం చేశారని, ముఖ్యమంత్రి పదవిని సైతం లేక్క చేయలేదన్నారు. సామాన్య రైతుల సంక్షేమం కోసం బూర్గుల పోరాటం చేశారని, నిరంతరం జాతి ప్రయోజనాల కోసం పాటుపడ్డారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు ఉదయవర్లు బూర్గుల రామకృష్ణారావు జీవితంపై రచించిన పుస్తకాన్ని బండారు దత్తాత్రేయ అవిష్కరించారు.

## 16 నుంచి జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, డిసి అరుణకుమారి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను సిఎం కెసిఆర్ పిలుపు మేరకు ఈ నెల 16, 17, 18వ తేదీల్లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ర్యాలీలు, ఊరేగింపులు, బస్తీలు, కాలనీలలో జాతీయ జెండాలను ఎగరవేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను నిర్వహించే కార్యక్రమాలకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు అరుణకుమారి, శంకర్, కుషాయిగూడ ఏసీపి సాధన రష్మీ పెరుమాల్, సర్కిల్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎఇలు, ఎమ్మార్వో, టౌన్ ప్లానింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, నాయకులు గడ్డం రవికుమార్, గంగిడి కృష్ణారెడ్డి, పిట్టల నరేష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మలక్‌పేట నియోజకవర్గంలో పలు డివిజన్లలో బిజెవైఎం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ధరించి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ విమోచన సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, రమణ్‌సింగ్, దినేష్ గౌలికార్, శివ, చంద్రగిరి, భరత్, సురేష్, కిరణ్, సచిన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ ఇరువైపులా సమానంగా ఉండాలి : భవన యజమానులు



విస్తరణ పనులు జరుగుతున్న మీర్‌పేట్ కార్పొరేషన్ ప్రధాన రహదారి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో జిల్లెలగూడ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా నుండి అల్మాస్‌గూడ కమాన్ వరకు చేపట్టిన ప్రధానరోడ్డు విస్తరణను రోడ్డుకిరువైపులా హెచ్చుతగ్గులు కాకుండా సమానంగా తీసుకొని చేపట్టాలని ప్రధాన రహదారి గుండా ఉన్న పలు భవనాల యజమానులు కోరుతున్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుంటూ ప్రధాన రహదారిలో కొన్ని చోట్ల విస్తరణ ఎంత అనేది వారే నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని ఇళ్ళ ముందు ఎక్కువ కొన్ని ఇళ్ళ ముందు తక్కువ రోడ్డు విస్తరణ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని వారు విమర్శించారు. దీంతో రోడ్డు విస్తరణ అస్తవ్యస్తం అయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకొని ప్రధాన రహదారి విస్తరణ అంతా రోడ్డుకు ఇరువైపులా ఒకే విధంగా ఉండాలనీ అన్ని ఇళ్ళ ముందు సమానంగా కొలతలు తీసి విస్తరణ పనులు చేపడితే సమంజసంగా ఉంటుందని వారు సూచించారు. ఈ మేరకు కమీషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలనీ లేని పక్షంలో అన్యాయానికి గురవుతున్న భవన యజమానులు ఆందోళన చేయాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు.

## 15వేల మందితో జాతీయ సమైక్యత భావన : ఎమ్మెల్యే

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** జాతీయ సమైక్యత భావన కార్యక్రమంలో భాగంగా 3 రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్‌రెడ్డి ఇతర పోలీస్ అధికారులతో ఏర్పాటులకు సంబంధించి ప్రభాత్‌నగర్‌కాలనీలో చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 16వ తేదీన సుమారు 15వేల మందితో కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ నుంచి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. 17వ తేదీన జాతీయ జెండాలు ఎగురవేసి నెక్లెస్ రోడ్డుకు బయలుదేరి అక్కడి నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగసభకు ర్యాలీగా తరలి వెళ్తామని తెలిపారు. 18న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ప్రభాస్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.యాదగిరిముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, జయశ్రీ, బోడేపూడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విజేందర్‌రెడ్డిని పరామర్శించిన ఏపీ ఎమ్మెల్యే

**హయత్‌నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ టీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి విజేందర్‌రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు విజేందర్‌రెడ్డి నివాసానికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజేందర్‌రెడ్డి, అతని భార్య 4వ వార్డు కౌన్సిలర్ విద్యావతితో పాటు కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని వారు సూచించారు. తండ్రి జ్ఞాపకార్థం వి.పి.ఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు.

## ఇందిరానగర్‌లో కార్పొరేటర్ శ్రీవాణి పర్యటన

**రామంతపూర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** రామంతపూర్ డివిజన్ పలు ప్రాంతాల్లో బుధవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకటరావు, జిఎం, జాన్‌షరీఫ్, డీజీఎం రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేష్ హుండీ ఆదాయం రూ.9.10 లక్షలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలంలో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేషుడి హుండీ ఆదాయం రూ.9.10 లక్షలు వచ్చింది. నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. అయితే ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో బుధవారం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హుండీలు తెరిచి నగదు లెక్కింపు జరిపారు. ఈ మేరకు మొత్తం హుండీ ఆదాయం రూ.9లక్షల 10 వేల 291 రూపాయలు వచ్చింది. అయితే ఈ డబ్బులను బాలాపూర్ గ్రామంలోని బండ్లగూడ ఖాల్సా సొసైటీలో గణేష్ ఉత్సవ సమితి పేరిట ఉన్న ఖాతాలో జమ చేస్తామని అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్‌రెడ్డి తెలిపారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : మంత్రి



చెక్కు అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌కాలనీకి చెందిన ఎం.రాములు గుండెకు సంబందించిన ఆపరేషన్ కొరకు ఆర్థిక సహాయం కావాలని మంత్రిని సంప్రదించారు. ఈ మేరకు మంత్రి సబితారెడ్డి చొరవ తీసుకొని ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసి నుంచి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. ఆ చెక్కును రాములుకు బుధవారం మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్‌రెడ్డి, నాయకులు ధర్పల్లి అశోక్, కదారి రాజు యాదవ్, ఫయాజ్, మాదారం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లి గౌడ సంఘం సంక్షేమానికి కృషి : మంత్రి



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందిస్తున్న వీరవల్లి గౌడ సంఘం సభ్యులు

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** వీరవల్లి గ్రామ గౌడ సంఘం సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రైతు సంఘం నాయకులు కంచి మల్లయ్య, వీరవల్లి గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది సోములు నేతృత్వంలో గౌడ సంఘం సభ్యులు మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా కులవృత్తినే జీవనోపాధిగా భావించి జీవిస్తున్న తమకు ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల స్థలంలో ఈత చెట్టు విరివిగా పెంచేందుకు నీటి వసతి కల్పించాలని, స్థలంచుట్టూ ఫెన్సింగ్ వేయాలని దానికి సంబంధించి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు స్వామిగౌడ్, శేఖర్‌గౌడ్, నర్సయ్య, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు : శ్రీనివాస్



వేలం విజేతకు లడ్డూను అందజేసిన మాదరి శ్రీనివాస్

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత జరగడానికి సహకరించిన వారందరికీ మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని అనురాగ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కార్పొరేషన్ టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడి నిమజ్జన శోభా యాత్ర సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో రూ.45వేలకు దక్కించుకున్న ఆదిలక్ష్మి జ్యూయల్లర్స్ అధినేతలు పి.రాజు,రాహుల్‌కు అనురాగ్‌నగర్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణలో జరగడానికి సహకరించిన పోలీసులకు, కాలనీ వాసులకు, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి జె.మహేష్, సభ్యులు టి.ఉదయ్‌కుమార్, జె.రాజేష్‌లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు బ్రాహ్మణ సంఘాల సన్మానం



ఎమ్మార్వోను సన్మానించిన రాఘవరావు, జగన్మోహనాచార్యులు తదితరులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** బాలాపూర్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్‌రావును మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక నాయకులు సన్మానించారు. బుధవారం ఉదయం బాలాపూర్‌లోని ఎమ్మార్వో కార్యాలయానికి తరలివచ్చిన ఐక్య వేదిక నాయకులు మంగు రాఘవరావు, కొటారు ప్రమోద్, చక్రవర్తుల జగన్మోహనాచార్యులు, జిల్లెల్ల మధుసూదన్‌రావు తదితరులు ఎమ్మార్వో జనార్ధన్‌రావును కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## విశ్వకర్మ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి : కౌలె జగన్నాథం



సమావేశంలో మాట్లాడుతున్న జగన్నాథం తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాథం డిమాండ్ చేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ కాలనీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షలకు పైగా విశ్వబ్రాహ్మణ జాతీయులు ఉన్నారన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో మార్గదర్శి ప్రొ. కొత్తపల్లి జయశంకర్, శ్రీకాంతాచారిలు కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలోని రాజస్థాన్, హర్యానా, పంజాబ్, త్రిపుర, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో విశ్వకర్మ జయంతిని సెలవుదినంగా ప్రకటించారని మన రాష్ట్రంలో కూడా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాని, గవర్నర్, సిఎంకు లేఖలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లోజు చెన్నయాచారి, మురళీచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్‌కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బుధవారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సంబంధించి ఆసరా కార్డులను ఎమ్మెల్సీలు బొగ్గరపు దయానంద్‌గుప్తా, ఏగ్గె మల్లేష్, కొత్తపేట, చైతన్యపురి కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగ నరసింహగుప్తాలతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేశామన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ బందు పథకాన్ని కూడా ప్రవేశపెడుతుందని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రభుత్వం దళితబంధు ప్రవేశపెట్టిందని, అనేకమంది ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే విధంగా యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయసులో ఆసరా లేనివారికి ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా అండగా నిలుస్తుందని గుర్తు చేశారు. అనారోగ్యంతో



ఆసరాకార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు

బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కన్నా ముందు ఎల్‌ఓసి ద్వారా కూడా ప్రయోజనం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ బిజెపి నాయకులు లింగాల రాహుల్‌గౌడ్, తోట మహేష్‌యాదవ్, బొగ్గరపు శరత్‌చంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.నాగలక్ష్మి యాదగిరిముదిరాజ్, బోడేపూడి జ్యోతి, జయశ్రీ, వినోద్‌యాదవ్, సుందర్ నారాయణ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



బైక్ ర్యాలీలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ప్రభుత్వం సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెంనవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హయత్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి చింతలకుంటలోని చాకలి ఐలమ్మ విగ్రహం వరకు నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్స్‌లో ఈనెల 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరవుతారన్నారు. వేడుకలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, బండారి భాస్కర్, కొత్తరవీందర్‌గౌడ్, రామేశ్వర్, పారందమహేష్, గోవిందాచారి పాల్గొన్నారు.

## ఎంటమాలజీ సిబ్బందికి కిట్లు పంపిణీ : గీత



ఎంటమాలజీ సిబ్బందికి కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

**ఉప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఎంటమాలజీ సిబ్బందికి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ చేతులమీదుగా పిపిఇ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంటమాలజీ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ కిట్‌లో ఉన్న అన్ని వస్తువులను ఉపయోగించాలని, కచ్చితంగా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ ఎఇ నరేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ అజయ్, సిబ్బంది, నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఎద్దుల కొండల్‌రెడ్డి, జిఎస్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పోషకాహారం తీసుకోవాలి: అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మహిళలు తప్పని సరిగా సరైన పోషకాహారం తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ చార్మినార్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఎస్‌బి హెచ్-ఎ కాలనీ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన పోషన్ అభియాన్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు పోషకాహారం ప్రాముఖ్యతను తెలుసుకుని ఆరోగ్య పరిరక్షణకోసం తప్పనిసరిగా సరైన పోషకాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ జోత్స్నరెడ్డి, ఆర్ఐ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసీ సిబ్బందికి పిపిఇ కిట్ల పంపిణి



సిబ్బందికి కిట్లను పంపిణి చేస్తున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్, మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు జిహెచ్‌ఎంసీ ఎంటమాలజీ, పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్లను మల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్ వైజర్ కనకరాజు, డివిజన్ అధ్యక్షులు పళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, పైళ్ల ప్రవీణ్, పొన్నాల మహేందర్, రోపోలు శ్రీనవాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : రాధాధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** తెలంగాణ విమోచన దినోత్సవ అమృత ఉత్సవాల సందర్భంగా బుధవారం ఆర్కే పురం డివిజన్ బిజెపి నాయకులు జాతీయ జెండాలు చేతభూనీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్.కె.పురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కేసీఆర్ తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి తెలంగాణ వచ్చిన తర్వాత స్వాతంత్ర దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. సెప్టెంబర్ 17న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి బహిరంగ సభ నిర్వహిస్తున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముంత రాములు యాదవ్, సిద్దు ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, సుదర్శన్, వెంకట్ రెడ్డి, చిన్నం సతీష్, శివ యాదవ్, నర్సింహ రావు,సతీష్ నేత, కృష్ణ, పులి గౌడ్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి : కార్పొరేటర్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** స్థానికంగా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా పేర్కొన్నారు. చైతన్యపురి రోడ్ నంబర్ 16 అయ్యప్ప కమాన్ వద్ద ఇటీవల కురిసిన బారి వర్షాలకు రోడ్ కుంగి గోడ కూలిపోయింది. బుధవారం కార్పొరేటర్ పరిశీలించి పనులు చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాయినగర్ కొత్త డ్రైనేజ్ కి సంబంధించి జలమండలి అధికారులు బలరాం రాజు, శ్రీనివాస్, హరితతో కలిసి పరిశీలించి పనులు వేగవంతంగా చేయాలని కోరారు. అదేవిధంగా వార్డ్ కార్యాలయంలో పారిశుద్ధ సిబ్బందికి షూస్, రేడియం జాకెట్స్, సబ్బులు, ఆయిల్స్ కిట్లను అందజేశారు.

## కాంగ్రెస్ కార్యకర్తల అభిమానాన్ని ఎన్నటికీ మరువను: చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తనపై చూపిస్తున్న అభిమానాన్ని ఎన్నటికీ మరువనని రంగారెడ్డి జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. మంద మల్లమ్మ చౌరస్తాలోనున్న డిసిసి కార్యాలయంలో బుధవారం మహేశ్వరం నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ శ్రేణుల నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 35 సంవత్సరాల పై నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండడం తనకు గర్వంగా ఉందని అన్నారు. తనపై పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞుడినని ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులకు అండగా ఉండి కాంగ్రెస్‌కు సేవలు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు సత్యనారాయణ, నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, ఎరుకల వెంకటేష్‌గౌడ్, నిమ్మల వెంకటేష్‌గౌడ్, కీసరి యాదిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆల శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌వర్ధన్‌రెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, గెల్ల సుభాష్‌రెడ్డి, ఐతరాజు భాస్కర్, మురళిగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంటమాలజి సిబ్బందికి పిపిఇ కిట్స్ పంపిణీ



పిపిఇ కిట్స్ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్‌కు చెందిన ఎంటమాలజి సిబ్బందికి బుధవారం కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి పిపిఇ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంట మాలజి సిబ్బంది విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, నాలాలు శుభ్రం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీకాంత్‌రెడ్డి, ఫీల్డ్ వర్కర్స్ ఇంద్రసేన, జంగయ్య, యాదయ్య, వెంకటయ్య, సూర్యప్రకాష్, శివ ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తమ ప్లాట్లకు న్యాయం చేయండి : మధురానగర్ అసోసియేషన్



ఎఓకు వినతి పత్రం సమర్పిస్తున్న బాధితులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** అధికారుల సహాయంతో పెద్దలు, బడా పారిశ్రామికవేత్తలు నిరుపేదల భూములు కాజేయాలని చూస్తున్నారని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారం రెవెన్యూ గ్రామం మధురానగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎఓకు వినతి పత్రం అందజేసి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తట్టిఅన్నారం గ్రామం సర్వే నెంబర్లు 108, 109, 110, 111లోని 70 ఎకరాల 39 గుంటల భూమిని 1982లో 840 ప్లాట్లుగా వెంచర్ చేసి అమ్మడం జరిగిందన్నారు. ఈ భూమిని అధికారులతో కలిసి కొంతమంది రాజకీయ నాయకులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బలాల



నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల, అబ్రార్

**మలక్‌పేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి కృషి చేస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల పేర్కొన్నారు. అజంపుర డివిజన్‌లోని షోయబ్ మెమోరియల్ గ్రౌండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో వరదముంపు ప్రభావిత ప్రజలకు ఎమ్మెల్యే డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్‌తో కలిసి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ముంపు ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేశామని, వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలీం, వసీం, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.